## క్లుప్తంగా

### మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



మాట్లాడుతున్న ప్రిన్సిపల్ జీవనజ్యోతి

చిత్తూరు రూరల్: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఇన్‌చార్జ్ డీపీటీఓ నాగేశ్వరరావు అన్నారు. చిత్తూరు-2 డిపో గ్యారేజీలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నాగేశ్వరరావుతో పాటు పీవీకేఎన్ కళాశాల ప్రిన్సిపల్ జీవనజ్యోతి మాట్లాడారు. ఆర్టీసీలో పనిచేసే మహిళలు కూడా వృత్తిలో నైపుణ్యం కనబరుస్తూ మంచి ఫలితాలు సాధిస్తున్నారని అన్నారు. అనంతరం జిల్లాలో ఉత్తమ ఫలితాలు కనబరుస్తున్న ఆర్టీసీ ఉద్యోగినులకు నగదు రివార్డు, ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఏఓ లక్ష్మీ ప్రసాద్, పీఓ షాజాద్, అధికారులు పావని, అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

**ఎన్జీఓ హోమ్‌లో..**



మాట్లాడుతున్న డీడీ రాజ్యలక్ష్మి

చిత్తూరు కలెక్టరేట్: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సాంఘిక సంక్షేమ శాఖ డీడీ రాజ్యలక్ష్మి అన్నారు. గురువారం స్థానిక ఎన్జీఓ హోంలో ముందస్తుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా డీడీ మాట్లాడారు. అనంతరం మహిళా అధికారులు, సిబ్బందిని ఎన్జీఓ సంఘం జిల్లా అధ్యక్షులు రాఘవులు సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పనా అధికారిణి పద్మజ, మెడికలాఫీసర్ రూప తదితరులు పాల్గొన్నారు.

**కుటుంబానికి వెలుగు మహిళ**



కేక్‌కట్ చేస్తున్న విజయానందరెడ్డి

చిత్తూరు కార్పొరేషన్: ప్రతి కుటుంబ వెలుగు మహిళ అని చిత్తూరు వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త విజయానందరెడ్డి అన్నారు. గురువారం చిత్తూరులోని ఓ హోటల్‌లో నిర్వహించిన ముందస్తు మహిళ దినోత్సవంతో తన సతీమణి ఇందుతో కలిసి హాజరై మాట్లాడారు. ఒత్తిడితో ఉండే కుటుంబానికి ఆనందం ఇచ్చే వరం లాంటిది స్త్రీ అని, ఆమె లేకుండా ఎవరూ సంతోషంగా ఉండలేరన్నారు. అనంతరం సతీ సమేతంగా మహిళలతో కలిసి కేక్‌కట్ చేశారు. తొలుత పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గెలుపొందిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ హరిణిరెడ్డి నాయకులు జ్యోతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### సీఐగా లక్షుమయ్య



బంగారుపాళెం: స్థానిక అప్‌గ్రేడ్ పోలీస్ స్టేషన్ సీఐగా లక్షుమయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న సీఐ నాగరాజరావు చిత్తూరు వీఆర్‌కు వెళ్లారు. అనంతపురం వీఆర్‌లో ఉన్న లక్షుమయ్య ఇక్కడికి బదిలీ అయ్యారు.

### పరీక్ష సామగ్రి వితరణ



ఎస్టీ గురుకుల ప్రిన్సిపల్‌కు పరీక్ష సామగ్రి అందజేస్తున్న ప్రభాకర్‌నాయుడు

బంగారుపాళెం: మండలంలోని ప్రభుత్వ వసతి గృహాల్లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు గురువారం బంగారుపాళ్యానికి చెందిన దాత ఉపాధ్యాయుడు ప్రభాకర్‌నాయుడు పరీక్ష సామగ్రి అందజేశారు. ఎస్టీ గురుకుల, ఎస్సీ బాలురు, బాలికల హాస్టల్, బీసీ బాలికల వసతి గృహంలో ఉన్న 10వ తరగతి చదువుతున్న 47 మంది విద్యార్థులకు ఉచితంగా ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు, స్కేళ్లు మొదలైన వాటిని అందజేశారు.

### కర్ణాటక మద్యం సీజ్

చిత్తూరు అర్బన్: నగరంలోని గాయత్రీనగర్‌లో గురువారం టూటౌన్ సీఐ ఉలసయ్య ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు చేశారు. ఓ వ్యక్తి అనుమానాస్పదంగా సంచి తీసుకెళుతుండగా దాన్ని తనిఖీ చేశారు. సంచిలో 90 ప్యాకెట్ల కర్ణాటక మద్యం ఉండడంతో స్వాధీనం చేసుకుని అతడిని అరెస్ట్ చేశారు. నిందితుడు గిరింపేట దొరగుంటకు చెందిన నాగరాజు అని తేలింది.

### పోటీతత్వంతో వెళితే విజయం

చిత్తూరు కలెక్టరేట్: ఇంజినీరింగ్ విద్యార్థులు పోటీతత్వంతో ముందుకెళితే విజయాలు సాధిస్తారని టీఎస్‌పీఎల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అజిత్‌కుమార్ అన్నారు. గురువారం ఎస్వీసెట్ ఇంజినీరింగ్ కళాశాలలో ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ సెమినార్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆయన మాట్లాడుతూ, పరిశ్రమ 4.0, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్, డేటా అనలాటిక్స్‌పై విద్యార్థులు పట్టు పెంచుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ బాబు, ఈఈఈ హెచ్‌ఓడీ విజయ్‌కుమార్, వివిధ బ్రాంచుల విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హత కలిగిన ప్రతి కుటుంబానికీ లబ్ధి





ప్లాంట్ వద్ద కొళాయి తిప్పుతున్న మేయర్ అముద, చిత్రంలో మంత్రి పెద్దిరెడ్డి, పూతలపట్టు: ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి

- త్వరలో మ్యానిఫెస్టో విడుదల
- వాటర్ ప్లాంట్ల ప్రారంభోత్సవంలో మంత్రి పెద్దిరెడ్డి

చిత్తూరు కార్పొరేషన్/పూతలపట్టు: రాష్ట్రంలో గడచిన ఐదేళ్లలో అభివృద్ధి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చామని రాష్ట్ర అటవీ, విద్యుత్, భూగర్భ గనుల శాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం చిత్తూరు నగరంలోని ముత్తిరేవుల,మురకంబట్టు, పెద్దదళితవాడలో అభయ సాయిట్రస్ట్ రూ.30 లక్షలతో ఏర్పాటు చేసిన మూడు వాటర్ ప్లాంట్లను, అలాగే పూతల పట్టు మండలం మద్దులయ్యగారిపల్లెలోనూ అభయ సాయి ట్రస్ట్ ఏర్పాటు చేసిన మరో ఆర్వో ప్లాంట్‌ను మంత్రి ప్రారంభించి మాట్లాడారు. సామాజికసేవా దృక్పథంతో అభయ ట్రస్ట్ వాటర్‌ప్లాంట్లను ఏర్పాటు చేయడం అభినందనీయమని నిర్వాహకులను అభినందించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలోని అర్హులైన ప్రతి కుటుంబమూ లబ్ధి పొందిందన్నారు. ప్రజలకు మరింత మేలు చేసేలా అధిష్టానం ఎన్నికల మ్యానిఫెస్టోను రూపొందిస్తోందని, త్వరలో దీనిని విడుదల చేస్తారన్నారు. గతంలో ఎన్నడూ లేనంతగా సంక్షేమ పథకాలు పార్టీలకతీతంగా, కేవలం అర్హతే ప్రామాణికంగా వలంటీర్ వ్యవస్థతో లబ్ధిదారుల ఇళ్ల ముంగిటకు పథకాల ఫలాలు అందిస్తున్నామన్నారు. చేర్చామన్నారు. కుప్పంలో వైఎస్సార్‌సీపీ గెలుస్తుందని, చిత్తూరు ఎమ్మెల్యే, ఎంపీలను గెలిపించాలని కోరారు. చేసిన మేలును, మీకు జరిగిన మంచిని గుర్తుంచుకుని వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని మరోసారి ఆదరించాలని కోరారు. చిత్తూరు మేయర్ అముద మాట్లాడుతూ, ఆరు డివిజన్ల ప్రజలకు అనువైన స్థలంలో వాటర్ ప్లాంట్స్‌ను ఏర్పాటు చేశామన్నారు. అనంతరం అభయ సాయిట్రస్ట్ నిర్వాహకులు రామ్మూర్తిరెడ్డి, లోకేష్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీ రెడ్డెప్ప, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, వైస్ చైర్మన్ ధనుంజయరెడ్డి, సీఈఓ గ్లోరియా, మున్సిపల్ కమిషనర్ అరుణ, చుడా చైర్మన్ పురుషోత్తంరెడ్డి, వైఎస్సార్ సీపీ చిత్తూరు, పూతలపట్టు నియోజకవర్గ సమన్వయకర్తలు విజయానందరెడ్డి, డాక్టర్ సునీల్‌కుమార్, డిప్యూటీ మేయర్లు చంద్రశేఖర్, రాజేష్ కుమార్‌రెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ ధనుంజయ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ సరళామేరి, ఎల్‌బీఐ రామ్మూర్తి రెడ్డి, లోకేష్ రెడ్డి, పెనుగొండ పరిశీలకులు బాబురెడ్డి, కార్పొరేటర్లు సహదేవన్, నవీన్, హరిణిరెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు, లోకేష్‌రెడ్డి, ఎంపీపీ కుమారి, పూతలపట్టు మండల పార్టీ కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు జయచంద్రారెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, రాజారత్నంరెడ్డి, వైస్ ఎంపీపీ ద్వారకనాథ రెడ్డి, జెడ్పీటీసీ దేవిక, సర్పంచ్ రామతులసీ బాలాజీ, సింగిల్ విండో అధ్యక్షుడు దొరస్వామిరెడ్డి, సీఐ సుదర్శన్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

ఐరాల: గ్రామాల అభివృద్ధిపై అధికారులు ప్రత్యేక దృష్టిసారించాలని ఎంపీపీ మోహన్ ఆదేశించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ . తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఇల్లు లేని ప్రతి ఒక్కరికీ ఇంటి పట్టా మంజూరు చేయాలన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కిషోర్ మాట్లాడుతూ మండలంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంజూరైన 36 పనుల్లో 23 పనులు పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన పనులు పూర్తి దశకు చేరుకున్నాయన్నారు. ఏపీవో సంధ్య మాట్లాడుతూ మండలంలో రూ.6 కోట్ల ఉపాధి పనులు మంజూరైనట్లు తెలిపారు. ఏవో వరలక్ష్మి మాట్లాడుతూ మండలంలో రబీ సీజన్‌లో 9,025 ఎకరాల్లో వివిధ పంటలు సాగులో ఉన్నాయన్నారు. ప్రభుత్వం 522 మెట్రిక్ టన్నుల ఎరువులు సరఫరా చేసిందన్నారు. మండలంలోని ఎస్టీ దివ్యాంగులకు ప్రభుత్వం ట్రై సైకిళ్లు పంపిణీ చేస్తోందని తహసీల్దార్ శ్రీనివాసులు తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు తమ పరిధిలోని ఎస్టీ దివ్యాంగులను గుర్తించి పేర్లు నమోదు చేసి తమ కార్యాలయానికి పంపాలని సూచించారు. వైస్ ఎంపీపీలు నిత్య, రోజా, కో-ఆప్షన్ మెంబర్ హారూన్, ఎంపీడీవో కుసుమకుమారి పాల్గొన్నారు.

## మాతా-శిశు మరణాలకు అడ్డుకట్ట వేద్దాం



సమీక్షలో మాట్లాడుతున్న డీఎంఅండ్‌హెచ్‌ఓ

చిత్తూరు రూరల్: మాతా-శిశుమరణాల అడ్డుకట్ట వేసే దిశగా అధికారులు, సిబ్బంది సమష్టిగా కృషి చేయడంతోపాటు ప్రభుత్వ వైద్య సేవలను గర్భిణులు సద్వినియోగం చేసుకునేలా చూడాలని డీఎం అండ్‌హెచ్ ప్రభావతిదేవి ఆదేశించారు. చిత్తూరు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో గురువారం మాతా-శిశు మరణాలపై సమీక్షించారు. జనవరి నెలలో 17 శిశుమరణాలు, ఒక మాతృ మరణంపై ఆరా తీశారు. క్షేత్ర స్థాయి సిబ్బందిపై డీఎంఅండ్‌హెచ్‌ఓ ప్రశ్నల వర్షం కురిపించారు. భవిష్యత్‌లో మాతృ మరణాలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, గర్భిణులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. కార్యక్రమంలో డీఐఓ రవిరాజు, వైద్యులు ప్రశాంతి, శేఖర్, ఉషశ్రీ, జానకి, ధనశేఖర్, లత, జానకీరావ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మస్థైర్యంతో సత్తా చాటాలి



చిత్తూరు అర్బన్: మహిళలు ఆత్మస్థైర్యంతో అన్నింటా తమ సత్తా చాటాలని నగర కమిషనర్ జె అరుణ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని గురువారం సాయంత్రం నగరపాలక కార్యాలయంలో మెప్మా పరిధిలోని స్వయం సహాయక సంఘాల మహిళలతో కలిసి ఆమె కేక్ కట్ చేసి మాట్లాడారు. మహిళలు శక్తివంతంగా తయారైనప్పుడే కుటుంబాలు, సమాజం శక్తివంతమవుతాయన్నారు. సీఎంఎం గోపి, సీఈఓలు, ఆర్పీలు, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## ఎన్నికలప్పుడే బాబు బీసీ జపం



మాట్లాడుతున్న రాష్ట్ర పాలఏకరి కార్పొరేషన్ చైర్మన్ కుమార్‌రాజా

- చంద్రబాబు బీసీలకు చేసింది శూన్యం
- జగనన్న పాలనలోనే సమన్యాయం
- రాష్ట్ర పాలఏకరి కార్పొరేషన్ చైర్మన్ కుమార్‌రాజా

బంగారుపాళెం: ఎన్నికలు సమీపిస్తుండడంతో చంద్రబాబు బీసీ జపం చేస్తున్నారని రాష్ట్ర పాలఏకరి కార్పొరేషన్ చైర్మన్ కుమార్‌రాజా విమర్శించారు. ఆయన గురువారం తన నివాసంలో బీసీ నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు బీసీలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూశారని మండిపడ్డారు. నేడు బీసీ డిక్లరేషన్ అంటూ మాయమాటలు చెబుతూ కపట ప్రేమను ఒలకబోస్తున్నాడని పేర్కొన్నాడు. పవన్‌కళ్యాణ్ చంద్రబాబు పంచనజేరి సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బీసీలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఉన్నత స్థానాల్లోకి తీసుకువచ్చారని గుర్తు చేశారు. స్థానిక సంస్థల నుంచి మంత్రి వర్గం వరకు బీసీలకు అత్యంత ప్రాధాన్యత కలిప్తున్నారని తెలిపారు. 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి చైర్మన్లుగా, డైరెక్టర్లుగా బీసీలకు సముచిత స్థానం కల్పించారని వివరించారు. దేశంలో ఏ ముఖ్యమంత్రీ చేయనన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేశారని తెలిపారు. 2024 ఎన్నికల్లో మళ్లీ జగన్‌ను సీఎంగా గెలిపించుకునేందుకు బీసీలు కలసికట్టుగా పనిచేస్తామన్నారు. సమావేశంలో ఈడిగ, వడ్డెర, కురబ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్లు యల్లప్ప, మొగిలీశ్వర్, అమరనాథ్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు సుబ్రమణ్యం, బీసీ నాయకులు కృష్ణమూర్తి, సురేంద్ర, హరి, శ్రీనివాసులు, మహేంద్ర పాల్గొన్నారు.

## పరమేశ్వరుడి దివ్యతేజం



నంది వాహనంపై విహరిస్తున్న మొగిలీశ్వరుడు

బంగారుపాళెం: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మొగిలి శివాలయంలో మూడో రోజు గురువారం ఉదయం మొగిలీశ్వరస్వామి, కామాక్షమ్మ అధికార నంది వాహనాన్ని అధి రోహించి భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు చేశారు. అనంతరం అలంకార మండపంలో ఉత్సవమూర్తులను విశేషంగా అలంకరించి నంది వాహనంపై కొలువుదీర్చారు. మేళతాళాల నడుమ స్వామి వారు ఆలయ మాడ వీధుల్లో ఊరేగారు. భక్తులు స్వామి, అమ్మవారికి కర్పూర హారతులు సమర్పించి మొక్కులు చెల్లించారు. గాండ్లపల్లె గ్రామానికి చెందిన సాంబశివ నాయునివారు, వారి సోదరులు ఉభయదారులుగా వ్యవహరించారు. రాత్రి మొగిలీశ్వరస్వామి, కామాక్షమ్మ సింహ వాహనంపై విహరిస్తూ భక్తుల్ని అనుగ్రహించారు. బంగారుపాళ్యానికి చెందిన ఉషోదయ పాఠశాల యాజమాన్యం భారతి, ప్రతాప్‌చంద్రనాయుడు ఉభయదారులుగా వ్యవహరించారు.

**నేడు మహాశివరాత్రి**

మొగిలీశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం మహాశివరాత్రి ప్రత్యేక పూజలు, రాత్రి 12 గంటలకు లింగోద్భవ అభిషేకం, వృషభ వాహన సేవ తదితర కార్యక్రమాలను నిర్వహించనున్నటునో మునిరాజ తెలిపారు.

## నంది వాహనంపై ఊరేగిన పరమేశ్వరుడు

తవణంపల్లె: మహాశివరాత్రి ఉత్సవాల్లో గురువారం రాత్రి కాళభైరవేశ్వర స్వామి నంది వాహనంపై ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు. ఉదయం స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. రాత్రి ఉభయదారులు వినాయకం, దొరబాబు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నంది వాహన సేవను వైభవంగా నిర్వహించారు. విద్యుద్దీపాలతో అలంకరించిన పల్లకిలో కొలువుదీరిన పరమేశ్వరుడు గ్రామంలో ఊరేగారు.

## తహసీల్దార్‌గా హసీనాబీ



తవణంపల్లె: తహసీల్దార్‌గా హసీనాబీ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న గుణశేఖర్ రెడ్డి జిల్లా కలెక్టరేట్‌కు బదిలీ అయ్యారు. నంద్యాల జిల్లాలో పని చేస్తున్న హసీనాబీ ఇక్కడికి బదిలీ అయ్యారు.

## పకడ్బందీగా ఎన్నికల విధులు

– ఏఈఆర్వో, కమిషనర్ అరుణ

చిత్తూరు అర్బన్: నగరపాలక సంస్థ పరిధిలో ఎన్నికల విధులను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని ఏఈఆర్వో, కమిషనర్ అరుణ ఆదేశించారు. ఎన్నికల నియమావళి అమలుపై గురువారం సాయంత్రం వార్డ్ ప్లానింగ్, శానిటేషన్ ఎన్విరాన్‌మెంట్ కార్యదర్శులకు సమావేశం నిర్వహించి ఆమె మాట్లాడారు. ఏ క్షణమైనా ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉండడంతో క్షేత్రస్థాయిలో దీనికి సిద్ధంగా ఉండాలన్నారు. వార్డు స్థాయిలో ఎన్నికల మార్గదర్శకాలు అమలుపై వీడియో సమావేశం ద్వారా వార్డు కార్యదర్శులకు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మార్గ నిర్దేశం చేశారు. నగరపాలక సంస్థ పరిధిలోని ఇంజనీరింగ్ విభాగం సిబ్బందితో సమావేశమై ఎన్నికల నిబంధనల మేరకు నడుచుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏసీపీ రామకృష్ణుడు, ఇన్‌చార్జ్ ఎంహెచ్‌ఓ చిన్నయ్య, డీఈలు వెంకటప్రసాద్, రమణ, ఏఈలు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నగల దుకాణంలో చోరీకి యత్నం

బంగారుపాళెం: బంగారుపాళెంలో గురువారం వేకువజామున నగల దుకాణంలోదొంగలు పడ్డారు. స్థానిక నాలుగు రోడ్ల కూడలి రాజావీధిలో ముత్యాలమ్మ ఆలయం పక్కన జగదాంబ జ్యువెలర్స్‌ను మధు అనే వ్యక్తి నిర్వహిస్తున్నాడు. అతను బుధవారం రాత్రి దుకాణం మూసి ఇంటికి వెళ్లాడు. గురువారం తెల్లవారుజామున 2.30 గంటల ప్రాంతంలో ఆగంతకులు కారులో వచ్చి నగల దుకాణం వద్దకు వెళ్లారు. సీసీ కెమెరాను పక్కకు తిప్పి గేటుకు వేసిన మూడు తాళాలను పగులగొట్టారు. షట్టర్‌ను గ్యాస్ కట్టర్‌తో కట్ చేసే ప్రయత్నం చేశారు. అదే సమయంలో పక్క గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ద్విచక్రవాహనంపై అటుగా వచ్చాడు. అతన్ని చూసి దుండగులు కారులో పారిపోయారు. కారులో నలుగురు వ్యక్తులు వచ్చినట్లు తెలిపాడు. ఓ వ్యక్తి కారులో, మరో వ్యక్తి దుకాణం వద్ద, మరో ఇద్దరు రోడ్డు వద్ద అటుఇటూ చూస్తున్నట్లు తెలిపాడు. సదరు వ్యక్తి నగల దుకాణం యజమానికి ఫోన్‌చేసి చెప్పడంతో ఆయన దుకాణం వద్దకు చేరుకుని పరిశీలించారు. ఏమీ చోరీ కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. పట్టణం నడిబొడ్డులో ఇలాంటి చోరీలకు దుండగులు ప్రయత్నించడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

## లారీ ఢీకొని నలుగురికి తీవ్ర గాయాలు



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మహిళలు

పూతలపట్టు: మండలంలోని రంగంపేట క్రాస్ సమీపంలో గురువారం ఐచర్ వాహనాన్ని లారీ ఢీకొనడంతో నలుగురు మహిళలకు తీవ్ర గాయాలయ్యాయి. సీఐ సుదర్శన్‌ప్రసాద్ కథనం మేరకు.. మండలంలోని మూర్తిగానిపూరు గ్రామానికి చెందిన 8 మంది మహిళలు గురువారం రోడ్డు పనుల నిమిత్తం ఐచర్ వాహనంలో బయలుదేరారు. రంగంపేట క్రాస్ సమీపంలో తిరుపతి వైపు వెళ్తున్న లారీ ఢీకొంది. వ్యాన్ బోల్తా పడడంతో విజయలక్ష్మి, అమృత, ఊహ, సుశీల తీవ్రంగా గాయపడ్డారు. వారిని స్థానికులు చిత్తూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మిలిగిన నలుగురు మహిళలకు స్వల్పగాయాలయ్యాయి. ఇందులో సుశీల పరిస్థితి విషమంగా ఉండంతో వేలూరు సీఎంసీకి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ



రంజాన్‌తోఫాను అందజేస్తున్న విజయానందరెడ్డి

చిత్తూరు కార్పొరేషన్: మైనారిటీల సంక్షేమానికి కృషి చేస్తామని చిత్తూరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త విజయానందరెడ్డి అన్నారు. గురువారం ఆయన తన కార్యాలయంలో మైనారిటీలకు నిర్వహించిన సమావేశంలో నియోజవర్గంలోని ముస్లింలకు రంజాన్ తోఫాను వితరణ చేశారు. ఆయన మాట్లాడుతూ, చిత్తూరులో మైనారిటీ భవన్ ఏర్పాటుకు కృషి చేస్తామని, అలాగే షాదీమహల్‌ను అభివృద్ధి చేసి వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. రాబోవు ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మైనారిటీ జిల్లా అధ్యక్షుడు సయ్యద్, నాయకులు షకీల్ అహ్మద్, గనీ, రషీద్, ప్రేమ్, చాన్‌బాషా, ఖలీల్, చాపనీ తదితరులు పాల్గొన్నారు.

## బాబు మోసం చేస్తే జగనన్న న్యాయం చేశారు

- అన్ని వసతులతో వన్నెకులక్షత్రియుల కమ్యూనిటీ భవన్ నిర్మిస్తాం
- వైఎస్సార్ సీపీ చిత్తూరు నియోజవర్గ సమన్వయకర్త విజయానందరెడ్డి

చిత్తూరు కార్పొరేషన్: వన్నె రెడ్ల (వన్నెకుల క్షత్రియులు)ను చంద్రబాబు నమ్మించి మోసం చేస్తే.. వారికి జగనన్న అన్నింటా న్యాయం చేశారని వైఎస్సార్‌సీపీ చిత్తూరు నియోజకవర్గ సమన్వయకర్త విజయానందరెడ్డి అన్నారు. గురువారం ఆయన కార్యాలయంలో ఆ కుల సంఘ నాయకులతో సమావేశమయ్యారు. నగరంలో 2 ఎకరాల స్థలాన్ని వన్నెకుల క్షత్రియులకు ప్రభుత్వం మంజూరు చేసిందంటూ కలెక్టర్ ద్వారా పొందిన అనుమతి పత్రాలను నాయకులకు అందజేశారు. మూడు రోజుల్లో భూమిపూజ చేసి అన్ని వసతులతో కమ్యూనిటీ భవన్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. చిత్తూరులో టీడీపీ ఎమ్మెల్యే టికెట్ ఇస్తామని వన్నెకులస్తుడైన సీఆర్ రాజన్‌ను బాబు మోసం చేశారన్నారు. ఆయన వద్ద రూ.4 కోట్లు ఖర్చు చేయించి అవసరం తీరాక పక్కన పెట్టారన్నారు. దీనికి పూర్తిగా జగనన్న భిన్నమని స్పష్టం చేశారు. ఆ వర్గానికి ప్రాధాన్యం ఇస్తూ భరత్, సిపాయి సుబ్రమణ్యంలకు ఎమ్మెల్సీ పదవులను ఇచ్చారని గుర్తుచేశారు.. ప్రభుత్వం చేసిన మేలును ఎప్పటికి మరిచిపోలేమని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్ నాయకర్, కార్పొరేటర్ శశి నాయకర్, దీపక్ నాయకర్, కుమార్ నాయకర్, కెప్టెన్ శివ నాయకర్, వేలు నాయకర్, రాజేంద్ర నాయకర్ తదితరులు పాల్గొన్నారు.

**బాబు అవమానించారు**



2011 నుంచి స్థలం కోసం ప్రయత్నిస్తున్నాం. గతంలో వన్నియకులస్తులకు ఎమ్మెల్యే టికెట్ కావాలని చంద్రబాబును కలిస్తే మీకు అన్ని ఓట్లు లేవు.. తాను చెప్పిన వారినే గెలిపించాలంటూ మమ్మల్ని అవమానించారు. ఇప్పుడు సీఆర్ రాజన్ చేత కోట్లు ఖర్చు పెట్టించి టికెట్ ఇవ్వలేదు. ప్రభుత్వం 2 ఎకరాల స్థలం ఇచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా మా మద్దతు వైఎస్సార్‌సీపీకే ఇస్తాం.

– కాశీనాయకర్, జిల్లా అధ్యక్షుడు వన్నియ కుల సంఘం

**ఎమ్మెల్సీలు ఇచ్చారు**



ఉమ్మడి జిల్లాలో మా సామాజికి వర్గానికి జగనన్న ఇద్దరిని ఎమ్మెల్సీలుగా చేశారు. మా ఓట్లను వాడుకుని గతంలో గద్దెనెక్కిన బాబు మమ్మల్ని మోసం చేశాడు. కమ్యూనిటీ భవన్‌కు స్థలం కేటాయించారు. ఇది మాకెంతో సంతోషం.

– కన్నన్ నాయకర్, వ్యాపారి

## రాష్ట్రంలో జగనన్న సువర్ణ పాలన



మాధవరంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న పూతలపట్టు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సునీల్‌కుమార్

- వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సునీల్‌కుమార్

తవణంపల్లె: ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రంలో సువర్ణ పాలన అందిస్తున్నారని వైఎస్సార్ సీపీ పూతలపట్టు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సునీల్‌కుమార్ తెలిపారు. ఆయన గురువారం మాధవరం, మల్లకుంట పంచాయతీల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని వివరించారు. కార్యక్రమంలో అర్ధగిరి ట్రస్టు బోర్డు మాజీ చైర్మన్ పైమాఘం సుగుణాకర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు హరిరెడ్డి, వైస్ ఎంపీపీ పట్నం ప్రతాప్ రెడ్డి, నేతలు ప్రకాష్‌రెడ్డి, గాంధీబాబు, హరికృష్ణారెడ్డి, రమణారెడ్డి, రవిరెడ్డి, పరమేశ్వరరెడ్డి, కిషోర్ రెడ్డి, ఉమామహేశ్వరరెడ్డి, పూర్ణచంద్రారెడ్డి, శరత్‌రెడ్డి, జగన్నాథరెడ్డి, మధుకుమార్, ప్రకాష్‌బాబురెడ్డి, దయాకర్‌రెడ్డి, దినేష్‌రెడ్డి, స్వరూప్ రెడ్డి, రంజిత్‌రెడ్డి పాల్గొన్నారు.

**యుద్ధానికి సిద్ధం కావాలి**

ఐరాల: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సమష్టిగా పనిచేసి వైఎస్సార్ సీపీని గెలిపించి జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సునీల్‌కుమార్ పిలుపునిచ్చారు. ఆయన గురువారం కాణిపాకంలోని ఆర్‌ఆర్ పారడైజ్‌లో మండల స్థాయి బూత్ కమిటీ కన్వీనర్లు, బూత్ ఏజెంట్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ఘన విజయమే లక్ష్యంగా రాబోయే 45 రోజులు పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ మోహన్, పార్టీ నేతలు పాల్గొన్నారు.

## వైఎస్సార్ చేయూత సభ విజయవంతం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి

గుడిపాల: వైఎస్సార్ చేయూత సభను విజయవంతం చేయాలని ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి అన్నారు. గురువారంమండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ నాయకులకు మండల పార్టీ అధ్యక్షుడు జనార్దన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 11న గుడిపాలలో నిర్వహించ తలపెట్టిన వైఎస్సార్ చేయూత సభలో మండలంలోని 2200మంది ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సంబంధించి 45 నుంచి 60 ఏళ్ల మహిళలకు రూ.18,500 చొప్పున వారి ఖాతాల్లో జమ చేస్తారన్నారు. దీనికి పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలన్నారు. అనంతరం సర్పంచులు మధుసూదన్‌రాయల్, మధుసూదన్‌రెడ్డి, రజినీకాంత్ మాట్లాడారు. చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పచ్చి అవకాశవాది అని మండిపడ్డారు. పార్టీలు మారే ఆయనకు ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రీధర్‌రెడ్డి, రాజా, రెడ్డెప్ప, మురళి, మోహన్, శింభు, సాయి, క్రిష్ణారెడ్డి, జయరాంరెడ్డి, సంపూర్ణ, రవీంద్రారెడ్డి, డానియల్, గోపి, దయానందరెడ్డి పాల్గొన్నారు.